# మనం
## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
శుక్రవారం | 27 | అక్టోబర్ | 2023 | పేజీలు : 8






మల్లన్న సాగర్ బాధితులు రోజు కూలీలుగా మారారు

ఇబ్బందులు తప్పవు.... కుట్రలు చేస్తారు

రేషమున్నోడే న్యాయం వైపు ఉంటాడు

ఏమిచ్చినా తీసుకోండి... కమలానికి ఓటెయ్యండి

గజ్వేల్ బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్



# ఇది ధర్మ యుద్ధం

గజ్వేల్/జగదేవ్‌పూర్, అక్టోబర్ 26, మనం న్యూస్: డబ్బుల కట్టలు దిగుతాయి... మద్యం ఏరులై పారుతుంది... నేను వాటినివ్వలేను... జరిగేది మాత్రం ధర్మయుద్ధమేనని గజ్వేల్ బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. అపనిందలు మోపి పార్టీ నుండి గెంటేసినా ఆత్మగౌరవం కలిగిన హుజురాబాద్ బిడ్డను డబ్బుల వైపు నిలబడకుండా ఆత్మగౌరవం వైపు నిలబడ్డానని, రేపు ఇక్కడా అదే జరగబోతుందన్నారు. మొట్టమొదటి సారిగా గజ్వేల్‌కు వస్తున్నానంటేనే ఎక్కడికక్కడ దావత్‌లు పెట్టిర్రు.... పైసలు పంచిర్రు... రేపటి నుంచి కాషాయం కండువా ఉన్న వారిముందే పక్కోళ్లకు వేలకు వేలు పంచుతారు... కండువున్నోళ్లను ఇబ్బంది పెడుతారు.... అన్నింటికీ ఓపిక పడితేనే, గట్టిగా నిలబడితేనే ధర్మం గెలుస్తుందన్నారు. హుజురాబాద్ ఎన్నికల్లోనే చెప్పా... శిఖండితో యుద్ధం చేయ... వీరుడితో యుద్ధం చేస్తానని.... అన్నమాట ప్రకారమే గజ్వేల్‌కు వచ్చా... దీవించాల్సిన బాధ్యత మీదే.... అన్నారు. గజ్వేల్ నియోజకవర్గ బీజేపి అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం తొలిసారిగా గజ్వేల్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ నుండి మాజీ మున్సిపల్ ఛైర్మన్ గాడిపల్లి భాస్కర్, కాంగ్రెస్ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు మాందాడి జశ్వంత్‌రెడ్డిలతోపాటు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపి మిగతా 2లో..

## గజ్వేల్ ప్రజలు నియ్యత్ ఉన్నోళ్లు

సీఎం కేసీఆర్ వైపే నిలుస్తారు

కాంగ్రెస్, బీజేపిల డిపాజిట్లు గల్లంతే

ఉమ్మడి జిల్లాలో పదికి స్థానాల్లో బిఆర్ఎస్‌దే గెలుపు

మంత్రి హరీష్‌రావు

6లో



# మెదక్‌పై సిద్దిపేట పెత్తనం ఏంది?

- కార్యాలయాలు తరలిస్తున్నా మౌనమెందుకు?
- షుగర్ ఫ్యాక్టరీ తెరిపించేందుకు పదేళ్లు చాలలేదా?
- గణపురం ఆయకట్టు ఎత్తు పెంచితే నిరూపించు
- ఎమ్మెల్యే పద్మారెడ్డికి రోహిత్ బహిరంగ సవాల్
- అబద్ధాలు కాకుండా అభివృద్ధి చూపించి ఓట్లడుగు
- మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రోహిత్



పాపన్నపేట, అక్టోబర్ 26, మనం న్యూస్: ఈసారి ఎన్నికలు సిద్దిపేట దొరల పెత్తనానికి మెదక్ ఆత్మగౌరవానికి మధ్య కొట్లాట అని మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ అన్నారు. గురువారం పాపన్నపేట మండల కేంద్రంలోని మంజీరా గార్డెన్‌లో మండల సీనియర్ నాయకులు ప్రశాంత్‌రెడ్డి, ఎంపిపి చందన ప్రశాంత్‌రెడ్డి సహా సుమారు వేయి మంది వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పారీటలో చేరారు మిగతా 2లో..

# ఇది ధర్మ యుద్ధం





మొదటి పేజీ తరువాయి..

తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ గ్రామాల్లో గుడుంబా బంద్ అయింది. కేసీఆర్ లిక్కర్ మాత్రం ఏరులై పారుతోంది. అర్ధరాత్రి కడుపునొస్తే టాబ్లెట్ దొరకదేమో కానీ, కుతి కొట్టు కుంటే చాలు కోటర్లకు కోటర్లు లిక్కర్ దొరుకుతుందన్నారు. నీళ్లు తేవాలి... పంటలు పండించాలి.. అది ప్రభుత్వ బాధ్యత. దాన్నేమీ కాదనను... కానీ ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూములిచ్చిన వారిని అక్కున చేర్చుకోవాల్సిన బాధ్యత లేదా అని అడుగుతున్నాం. మల్లన్న సాగర్‌లో ఇళ్లు కోల్పోయి, భూములు కోల్పోయి వచ్చిన వారంతా ఎలా ఉన్నారని ఒక్కసారి ఆలోచించావా...? కేసీఆర్ ..? అంటూ తమదైన శైలిలో విమర్శలు చేశారు. ప్రాజెక్టులకు భూములిచ్చిన రైతులు రోజు కూలీలుగా మారుతారా...! సిగ్గు సిగ్గు....!! అన్నారు. రేషమున్నోడు ముమ్మాటికి న్యాయం వైపే నిలబడుతాడు. తెలంగాణ ఉద్యమం మొదలైన నాటి నుండి ఇప్పటి వరకు ప్రతి సందర్భంలో న్యాయం వైపే నిలబడ్డా. 20 ఏళ్లు పని చేయించుకొని బదనాం చేస్తే అవమానాన్ని భరించలేక బయటకు వచ్చా. పార్టీ బి ఫామ్ కేసీఆర్ ఇవ్వచ్చుగాక... ప్రజల ఆశీర్వాదమే తనను ప్రతిసారి దీవించిందన్నారు. బి ఫామ్ ఇస్తేనే గెలిస్తే మరి ప్రతి ఒక్కరు ఎందుకు గెలవడం లేదన్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మె అయినా, ఆర్టీసి ఉద్యోగుల సమ్మె అయినా వారి వెంట నిలబడ్డా. ఒకనాడు ఆర్టీసి కార్మికులు సమ్మె చేస్తున్న ఉద్యోగ నాయకులు కాపాడమని వేడుకున్నా కనికరించలే... నేడు ప్రభుత్వ ఉద్యోగుల్లా మార్చామంటూ చెబుతున్నావంటే నాడు అణగదొక్కి నేడు అందలమెక్కించావంటే ఓట్ల రాజకీయం కాక ఇంకేంటన్నారు. గజ్వేల్ నాకు కొత్త కాదు, 1992లో వర్గల్ నుండే నా వ్యాపారాన్ని మొదలు పెట్టా.. ఇక్కడున్న ప్రతి ఒక్కరు నాకు ఆత్మీయులే. అందరితో అనుబంధముందన్నారు. తెలంగాణకు ఒక్క పైసా ఇవ్వను... అని అహంకారంతో మాట్లాడిన మాటలకు ప్రజాప్రతినిధిగా అసెంబ్లీలో గంటపాటు ఆత్మగౌరవాన్ని ఆవిష్కరించేలా మాట్లాడిన ఆ మాటలే తనకు మధుర క్షణాలు, తీపి జ్ఞాపకాలు అన్నారు. హుజురాబాద్‌లోనే చెప్పా.. దళితబంధు అందరికీ అందదని... అది ఎన్నికల డ్రామా అని. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో గజకర్ణ గోకర్ణ విద్యలను ప్రదర్శించి 600 కోట్లు కుమ్మరించినా ప్రజలు ధర్మం వైపే నిలబడ్డారన్నారు. ఈటల రాజేందర్ గజ్వేల్‌కు వస్తుండంటేనే ఇక్కడి ప్రజాప్రతినిధులకు, పార్టీ నాయకులకు గౌరవం పెరిగిందన్న విషయం మర్చిపోవద్దన్నారు. రెండుసార్లు గుండెల్లో పెట్టుకొని ఆశీర్వదించి దీవిస్తే కనీసం బుక్కెడు బువ్వ పెట్టి వారిపట్ల మర్యాద కనబర్చలేదన్నారు. కారుకు పంక్చర్ తప్పదని భావించి ఆగమాగమవుతూ కుటిల రాజకీయాలకు తెరలేపుతారు. డబ్బులైతే లేవు... ధర్మం కోసం కొట్లాడే బిడ్డను... మచ్చలేని మనిషిని... ఆశీర్వదించండన్నారు. బీజేపి అధికారంలోకి వస్తే కౌలు రైతులను ఆదుకునే జిమ్మెదారి మాది. పేద రైతులకు మాత్రమే రైతుబంధు ఇస్తాం. గింజ తరుగు లేకుండా ధాన్యాన్నంతా కొంటాం.. నిరుద్యోగులకు నౌకర్లిస్తాం.. నిండు మనసుతో దీవించండి. కేసీఆర్ పీడ విరుగుడు కావాలంటే ఓటుతోనే సమాధానం చెప్పాలన్నారు. దుబ్బాక శాసన సభ్యులు రఘునందన్‌రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ అనే చెరువు



తెగింది. ఇక అడ్డుకట్ట వేయలేరు. మామొచ్చినా, అల్లుడాపినా ఇక ఆగేది లేదు. పదేండ్లు కనీసం కనిపించని, పట్టించుకోని కేసీఆరే కలవలేకపోయినా.. క్షమించండి.. అన్నారంటేనే గజ్వేల్‌లో ఓటమి ఖాయమని భావించారని దుబ్బాక శాసనసభ్యులు రఘునందన్‌రావు అన్నారు. ఇన్ని రోజులు పాలించావో, దోచుకున్నావో, దాచుకున్నావో ఇక చాలు దొర .... అంటూ సెలవు చెప్పేందుకు గజ్వేల్ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. 55 శాతం పైగా ఉన్న బిసిలను ఎంతమాత్రం పట్టించుకోని బిఆర్ఎస్ సర్కార్ కులవృత్తుల ద్వారా బతకండంటూ గొప్ప సలహా ఇచ్చి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసారన్నారు. బిసిలకు ఎంతటి ప్రాధాన్యత ఇస్తున్నారో మంత్రి పదవులు అనుభవిస్తున్న తలసాని శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్‌లే చెప్పాలన్నారు. అవసరమున్నప్పుడే ఆత్మీయత, అవసరం తీరాక కన్నెత్తి కూడా చూడకపోవడం హరీష్‌రావు నైజమన్నారు. సిద్ధిపేటకు, గజ్వేల్‌కు, దుబ్బాకకు అన్నీ నేనే అంటూ పోజులు కొడితే దుబ్బాకలో గట్టిగా బుద్ధి చెప్పారని, ఆరడుగుల బుల్లెట్ అంటూ చెప్పుకుంటున్న ఆ బుల్లెట్ మందు లేదని, ఒట్టి బుర్ర మాత్రమే మిగిలిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి దళితుడే అంటూ మోసం చేసిన కేసీఆర్ కనీసం ఆ సామాజిక వర్గానికి ఒక్క మంత్రి పదవి ఇవ్వని కేసీఆర్‌కు చావు డప్పు కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసులతో బెదిరిస్తాం.. అంటే కుదరదని, ఆకలినైనా భరిస్తాం తప్పితే ఆత్మాభిమానాన్ని మాత్రం అమ్ముకోమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు దారం గురువారెడ్డి, చొప్పదండి విద్యాసాగర్, బైరి శంకర్ ముదిరాజ్, ఉడుత మల్లేశం యాదవ్, కొత్తపల్లి వేణుగోపాల్, నలగామ శ్రీనివాస్, నందన్ గౌడ్, కుమ్మరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఘన స్వాగతం

బీజేపి గజ్వేల్ నియోజకవర్గ అభ్యర్థిగా తొలిసారి గజ్వేల్‌కు వచ్చిన ఈటల రాజేందర్‌కు పార్టీ నాయకులు, శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. వంటిమామిడి నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు స్వాగతం పలుకగా వర్గల్ సరస్వతి క్షేత్రంలో పూజలు చేసిన అనంతరం గజ్వేల్‌లోని కోట మైసమ్మను దర్శించుకున్నారు.



## రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

### దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి

### ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా దాసరి సంఘం ఏకగ్రీవ తీర్మానం

మిరుదొడ్డి, అక్టోబర్ 26, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని దుబ్బాక నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో పర్యటించారు. ఖాజీపూర్ గ్రామ దాసరి సంఘం సభ్యులు ఈసారి వేసే ప్రతి ఓటు కొత్త ప్రభాకర్‌రెడ్డికే వేస్తామని ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాసరి సంఘం సభ్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో జరగని అభివృద్ధి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సారథ్యంలో దుబ్బాక నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి జరిగిందన్నారు. ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి సారథ్యంలో అక్బర్‌పేట భూంపల్లి మండలాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు మేము కారు గుర్తుకు ఓటేస్తామని తెలిపారు. బీజేపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు చెప్పే మాటలు అవాస్తవమన్నారు. ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పని చేసే పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, కాబట్టి తాము బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికే ఓటు వేస్తామని తీర్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజీపూర్ గ్రామ తెరాస కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్‌పై సిద్దిపేట పెత్తనం ఏంది?

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా రోహిత్ వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిద్ధిపేట దొరలు మెదక్ పైన పెత్తనం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మెదక్ నుండి ఆఫీస్‌లు ఎత్తుకెళ్లిన దొంగ మంత్రి హరీష్‌రావు అని మండిపడ్డారు. ఈ ఎన్నికలు సిద్దిపేట దరొల ఆత్మగౌరవం నిజాలు అంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేసి పద్మా దేవేందర్‌రెడ్డిని ఓడించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అబద్ధాలు చెప్పి ఓట్లు దండుకోవాలని ఆరాటపడుతున్న మెదక్ ఎమ్మెల్యేకుఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. గణపురం ఆయక ట్టు ఎత్తు పెంచామని ప్రగల్భాలు పలుకుతున్న ఎమ్మెల్యే 48 గంటల్లో గణపురం ఆయకట్టు మీదకు వచ్చి ఎక్కడ ఎత్తు పెంచారో చూపించాలని బహిరంగ సవాల్ విసిరారు.ఎమ్మెల్యేగా గెలిచిన వందరోజుల్లో మంబోజిపల్లి నిజాం షుగర్ ప్యాక్టరీని తెరిపిస్తామని చెప్పిన పద్మారెడ్డికి పదేళ్లు సరిపోలేదా అని ప్రశ్నించారు. ఏడుపాయల దేవస్థానం మెదక్ జిల్లా మెదక్ సిఎస్ఐ చర్చిలను టూరిజంగా అభివృద్ధి చేస్తామని చెప్పి సిద్దిపేట కోమటి చెరువును టూరిజం స్పాట్ చేశారని పద్మా దేవేందర్‌రెడ్డికి మెదక్‌కు చేసిందేమీ లేదని, ఆమెకు డిపాజిట్ కూడా దక్కకుండా ఓడించాలన్నారు. రాబోయేది ఇందిరమ్మ రాజ్యమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అంతకుముందు సీనియర్ నాయకులు ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తమకు పదవులు ఇచ్చినప్పటికీ పార్టీలో తాము ఎన్నో అవమానాలు భరించామని, ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ పార్టీకి రాజీనామా చేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో మైనంపల్లి రోహిత్‌ను భారీ మెజార్టీతో గెలిపించితీరుతామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో బాచారం ఎంపిటిసి నాగమణి, అరికెల ఎంపిటిసి స్వప్న రాజు నాయక్, మల్లంపేట సర్పంచ్ బాపురెడ్డి, ఉప సర్పంచ్ పొట్టి మల్లయ్య, మాజీ



ఎంపిటిసిలు నమ్మల గారి నారాయణ, నీరుడి రమణయ్య,స త్యానారాయణ గౌడ్, కొత్తపల్లి అరుణ్ కుమార్, అన్నారం లక్ష్మీనారాయణ, నర్సింలు, ఉస్మాన్ సాహెబ్, అన్నారం మాజీ సర్పంచ్ మోహన్, కట్ట సుధాకర్, దాసరి సంగమేష్ తదితరులు ఉన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు గోవింద్‌నాయక్, మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప, యువజన కాంగ్రెస్ మెదక్ అధ్యక్షులు రమేష్ గౌడ్, వరుణ్‌రెడ్డి, ఎంపిటిసి ఆకుల శ్రీనివాస్,నిటలాక్షప్ప, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# స్వేచ్ఛగా ఓటేయండి



- మీకు భరోసాగా మేమున్నాం
- ప్రచారాన్ని అడ్డుకునే హక్కు ఏవరికి లేదు
- హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీశ్

కోహెడ,అక్టోబర్ 26,(మనం న్యూస్)ః ఓటు ఎంతో పవిత్రమైనదని, దానిని స్వేచ్ఛగా వినియోగించుకోండి మీకు మేమ భరోసాగా ఉంటామని హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీశ్ అన్నారు. మండల కేంద్రంలో ఏసిపి సతీశ్, హుస్నాబాద్ సి.ఐ.కిరణ్ ఆధ్వర్యంలో సశస్త్ర సీమా బల్ కేంద్ర బలగాలతో గురువారం పోలీసుల కవాతు నిర్వహించారు. ఆనంతరం ఏసిపి సతీశ్ మాట్లాడుతూ ఓటర్లలో నమ్మ కాన్ని, ధైర్యాన్ని కలిగించడానికి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించ డానికే ''ఫ్లాగ్ మార్చ్'' నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫ్లాగ్ మార్చ్ అనేది విధి నిర్వహణలో ఒక భాగమని, స్వేచ్ఛాయూత వాతావరణం కల్పించడానికి, సంఘ విద్రోహ శక్తులకు హెచ్చరికలు తెలపడానికి నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు, రాజకీయ పార్టీలు ప్రతి ఒక్కరూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించ డానికి సహకరించాలన్నారు. ఆటంకం కలిగించే చర్యలను ఉపేక్షించేది లేదని, పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూనే తమ విధి నిర్వహణ పట్ల బాధ్య తయుతంగానే వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. లేదంటే డయల్ 100, కంట్రోల్ రూమ్ 8712667100 కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. మద్యానికి, డబ్బులకు మరే ఇతర వస్తువు లకు బానిసలు కావొద్దన్నారు. మీకు నచ్చిన మెచ్చిన అభ్యర్థికి నిజాయితీగా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా ఓటు వేసి ఓటు శాతాన్ని పెంచాలని ఆయన సూ చించారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను జరిపించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని ఆయన వెల్లడించారు. పోలింగ్ రోజు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు సమకూర్చడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఏ పార్టీ నుండి ఏ వ్యక్తి వచ్చిన ఏ గ్రామంలోనైనా ప్రచారం చేసుకోవచ్చు అన్నారు. వారిని ఏవరూ అడ్డుకోవద్దు అని ఆయన హెచ్చరించారు. అడ్డుకున్న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పారామిలటరీ దళాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏవరైన ఓటేయమని డబ్బులు పంచితే భారత ఎన్నికల సంఘం నూతనంగా ప్రవేశపెట్టిన సీ-విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోహెడ సబ్ఇన్‌స్పెక్టర్ తిరుపతి, హుస్నాబాద్ సబ్ఇన్‌స్పెక్టర్ తోట మహేశ్, అక్కనపేట సబ్ఇన్‌స్పెక్టర్ తాండ్ర వివేక్, పోలీస్ సిబ్బంది, తదితరులున్నారు.





## సుంచనకోటలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

చేర్యాల, అక్టోబర్ 26, మనం న్యూస్ః చేర్యాల మండలంలోని సుంచన కోట గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్‌బిఐ లీడ్ డిస్ట్రిక్ ఆఫీసర్ తాన్య సంఘమా పాల్గొని మాట్లాడారు. రద్దు చేసిన రూ.2 వేల నోట్లు ఇంకా ఎవరి దగ్గరైనా ఉంటే వాటిని హైదరాబాద్ ఆర్‌బిఐ కార్యాలయంలో మార్చుకోవాలని సూచించారు. అదేవిధంగా సిద్దిపేట జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యజిత్ మాట్లాడుతూ తీసుకున్న లోన్ సరైన సమయంలో కట్టడం ద్వారా భవిష్యత్తులో ఎక్కువ లోన్ పొందే అవకాశం ఉంటుందన్నారు. పిల్లలకు ఏటియం కార్డు ఇచ్చి వాటి సమాచారం ప్రైవేటు యాప్‌లో దాచి ఉంచడం ద్వారా నష్టపోయే ప్రమాదం ఉందని, ఎవరికైనా పై చదువుల కోసం ఆర్థిక అవసరాలకు లోన్ కావాలంటే ఆర్‌బిఐ అనుమతి పొందిన బ్యాంకు నుండి తప్ప ఇతర లోన్ యాప్‌ల నుండి తీసుకొని నష్టపోవద్దని సూచించారు. చేర్యాల డబ్ల్యూడిసిసి బ్యాంకు మేనేజర్ నందిని మాట్లాడుతూ బ్యాంకు కేవలం లోన్ కోసమే కాకుండా అన్ని రకాల సేవలు అందించేందుకు ఉందని, ప్రతి ఒక్కరు ఏదో ఒక ఆరోగ్య లేక జీవిత భీమా పాలసీ కలిగి ఉండాలని, దీని ద్వారా కుటుంబం రోడ్డుపాలు కాకుండా ఆర్థిక భరోసా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూడిసిసి బ్యాంకు నోడల్ మేనేజర్, బ్యాంకు సిబ్బంది దయాకర్, చేర్యాల కో ఆర్డినేటర్ పోతుగంటి కరుణాకర్, సాయికుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకై ఫ్లాగ్‌మార్చ్

### సిద్దిపేట ఏసిపి సురేందర్‌రెడ్డి



నంగునూరు, అక్టోబర్ 26, మనం న్యూస్ః రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకై ప్రత్యేక బలగాల ద్వారా ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించడం జరుగుతుందని సిద్దిపేట ఏసిపి సురేందర్‌రెడ్డి, సిద్దిపేట రూరల్ సిఐ, రాజ్‌గోపాల్‌పేట ఎస్ఐ మోహన్‌రెడ్డిలు అన్నారు. గురువారం బిఎస్ఎఫ్ బలగాలు నంగునూరు మండలంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నేడు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించడానికి సిపి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును స్వతంత్రంగా వినియోగించుకోవాలన్నారు. ఓటు వజ్రాయుధమని, ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు ప్రాధాన్యత చాలా గొప్పదన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటును వినియోగించుకొని ఓటింగ్ శాతం పెంచాలన్నారు.



# పేకాట స్థావరంపై దాడి... ఆరుగురి అరెస్ట్

### నగదు, మోటార్ సైకిళ్లు, కార్లు, ఫోన్‌లు స్వాధీనం



కొండపాక, అక్టోబర్ 26, మనం న్యూస్ః కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొడకండ్ల గ్రామ శివారులో పేకాట స్థావరంపై ఎస్ఐ పుష్పరాజ్ ఆధ్వర్యంలో పోలీసులు గురువారం ఆకస్మిక దాడి చేశారు. కొడకండ్ల గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేయగా పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.54, 835లను, రెండు మోటార్ సైకిళ్ళ, రెండు కార్లు, ఆరు మొబైల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. పేకాట ఆడుతున్న వారంతా కొడకండ్ల, గజ్వేల్ ప్రాంతాలకు చెందిన వారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాలలో ఫామ్‌హౌజ్‌లలో, ఇళ్లలో లేదా బహిరంగ ప్రదేశాల్లో పేకాట, జూదం, మరే ఇతర చట్ట వ్యతిరేక కార్యక్రమాలు ఎవరైనా నిర్వహించినట్లు తెలిస్తే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 87126 67100 నెంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. పేకాట, జూదం వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## ఘనంగా దుర్గాభవాని నిమజ్జనం

నంగునూరు, అక్టోబర్ 26, మనం న్యూస్ః మండల కేంద్రమైన నంగునూరులో శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గా భవాని మాత అమ్మవారి నిమజ్జనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రధాన వీధుల గుండా అమ్మవారిని ఊరేగించి డిజే మోతలతో, ఆటపాటలతో నృత్యాలు చేస్తూ ఘనంగా నిర్వహించారు. అంతకుముందు అమ్మవారి ఆభరణాలు, వస్త్రాలు తదితరాలను వేలంపాట నిర్వహించారు. అమ్మవారి ఓడిబియ్యం, గాజులు భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోల సతీష్ గౌడ్, మద్దూరు శ్రీనివాస్ గౌడ్, కోల శ్రీధర్ గౌడ్, సాదుల రాజు, అనంతారం నగేష్, తోట హరీష్, నర్సింలు, శ్రీనివాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే.. కరెంటు కాటగల్వుడే

**గ్యారంటీ కార్డు కాదు..అది ఓ బోగస్ కార్డు**

**టికెట్ నాదంటే నాది అంటూ కొట్లాట**

**హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత**

హుస్నాబాద్,అక్టోబర్ 26,(మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ నిన్నగాక మొన్న కర్ణాటకలో గెలిచింది. ఆడ ఏం దైలాగులు కొట్టిండ్రు. 20 గంటల కరెంటు ఇస్తమన్నరు. ఇటీవల కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య...5 గంటల కరెంటిస్తం, అండ్లనే సగవెట్టుకోండ్రి అన్నడు. ఇక్కడ కూడా కాంగ్రెస్ అధ్యక్షుడు కడుపుల మాట కక్కిండు.రైతులకు ఎందుకు 24 గంటల కరెంటు..వేస్ట్...3 గంటలు సరిపోతదని మాట్లాడుతున్నడు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కాటగలుస్తదని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత అన్నారు. పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు గురువారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత మాట్లాడుతూ హుస్నాబాద్‌లో రూ.345 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయన్నారు. గల్లీ గల్లీకి సిసి రోడ్లు, మున్సిపల్ కార్యాలయం, ఐఓసీ బిల్డింగ్, ఎల్లమ్మ చెరువు సుందరీకరణలాంటి ఎన్నో అభివృద్ధి పథకాలను తాజామాజీ శాసనసభ్యుడు వొడితల సతీశ్‌కుమార్ చేసారని ఆమె గుర్తు చేసారు. కాంగ్రెస్ చెప్పే అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మరని ఆమె పేర్కొన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను గడప గడపకు ప్రచారం చేస్తామని ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చెప్పేదొకటి..చేసేదొకటి అంటూ ఆమె మండిపడ్డారు. కర్ణాటకలో విద్యుత్ సంక్షోభం ఏర్పడుతుందని తెలంగాణలో మాత్రం రైతులకు నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆమె కొనియాడారు. కాంగ్రెస్ పాలిస్తున్న రాష్ట్రంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆమె దుయ్యబట్టారు. కర్ణాటకలో అమలు చేయలేదు కానీ తెలంగాణలో అమలు చేస్తారా అంటూ ఆమె ప్రశ్నించింది. హుస్నాబాద్‌లో కాంగ్రెస్ పార్టీలో ఒకరేమో టికెట్ నాదేనని కొత్తకొండ దేవాలయంలో ప్రచార రథాలకు పూజలు చేస్తుంటే మరో నేత కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోయిందంటూ బస్సుల్లో కాంగ్రెస్ నేతలను తీసుకుపోతుంటే నవ్వు వస్తోందన్నారు. పిల్లర్లు కుంగితే దానిని పెద్ద హంగామా చేస్తున్నారని ఆమె తెలిపారు. కాంగ్రెస్‌వి గ్యారంటీ లేని హామీలు అన్నారు. కర్ణాటకలో రైతులకు కరెంటు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. తెలంగాణ ప్రాంతంలో కర్ణాటక రైతులు కాంగ్రెస్‌కు ఓటేయద్దు అంటూ ప్ల-కార్డులతో తిరుగుతున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రాంరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజిని, నేషనల్ లేబర్ కోపరేటివ్ ఫెడరేషన్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మీ, కౌన్సిలర్లు గోవిందు రవి, భాగ్యరెడ్డి, హరీశ్, కొంకటి నళినిదేవి,మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, నాయకులు ఆయూబ్‌పాషా, తదితరులున్నారు.




## ఘనంగా దుర్గాదేవి శోభాయాత్ర

**ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు**



కొండపాక, అక్టోబర్ 26, మనం న్యూస్: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు భక్తులచే విశేష పూజలందుకున్న శ్రీ దుర్గాదేవి ప్రత్యేక అలంకారంతో గురువారం నిమజ్జనానికి బయలుదేరింది. మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గాదేవి శోభాయాత్ర కన్నుల పండువగా శోభాయమానంగా సాగింది. యువకుల కేరింతలు, పూణె బ్యాండ్, కేరళ కవాడియా నృత్యాలతో డిళ్లం బల్లెం మోతలతో, డీజే పాటలతో శోభాయాత్ర ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. అనంతరం చెల్లన్ చెరువులో అమ్మవారిని గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. ఈ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు మహా అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ చేపట్టిన పోలీసులు



కొండపాక, అక్టోబర్ 26, మనం న్యూస్: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజలను మభ్యపెట్టేందుకు ఎలాంటి సరుకులను తరలించడాన్ని నిషేధిస్తూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పోలీసులు వాహనాల తనిఖీలు ప్రారంభించారు. ఈ మేరకు కొండపాక మండలం వెలికట్ట రోడ్డు వద్ద జనగామ రోడ్డుపై గురువారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో సెంట్రల్ ఫోర్స్, బిఎస్ఎఫ్ వారు సంయుక్తంగా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



నంగునూరు, అక్టోబర్ 26, మనం న్యూస్: అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నంగునూరు మండలం రాజ్‌గోపాల్ పేట గ్రామంలో గురువారం జరిగింది. గ్రామస్తులు, రాజ్‌గోపాల్‌పేట ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మొగిల్ల మల్లేశం (48) తన కూతురుకు రెండు సంవత్సరాల క్రితం పెళ్లి చేయగా సుమారు రూ.6 లక్షల వరకు అప్పులు కావడంతో అప్పులు ఎలా తీర్చేదని దిగాలు చెంది బుధవారం ఇంట్లో గొడవపడి సిద్దిపేట వెళ్లిన మల్లేశం గడ్డిమందు తెచ్చుకొని ముండ్రాయి సమీపంలోని నరసింహ స్వామి దేవాలయం వద్ద గడ్డి మందు తాగి పడి ఉన్నాడు. దీన్ని గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో అతన్ని బుధవారం రాత్రి సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఉదయం 7:45 గంటలకు మరణించినట్లు తెలిపారు. మృతునికి కుమారుడు, కూతురు ఉన్నారు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



బెజ్జంకి, అక్టోబర్ 26, మనం న్యూస్: కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బెజ్జంకి మండలంలోని గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాజీ ఎంపిపి ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు గూడెల్లి శ్రీకాంత్, మండల కార్యదర్శి గూడెల్లి ఐలయ్య, గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు బోనాల ఐలయ్య సమక్షంలో వారు పార్టీలో చేరడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బిఆర్ఎస్ అవినీతి పాలనతో విసుగు చెంది ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం వైస్ ప్రెసిడెంట్ మహంకాళి బాబు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సయ్య, ముత్తయ్య, మెరుగు కనకయ్య, నర్సయ్య, అనిల్, సతీష్, ప్రవీణ్, సంపత్, నర్సయ్య, లక్ష్మణ్, నర్సయ్య వెంకటేష్ తదితరులు పార్టీలో చేరారు.

## సిఆర్‌పిఎఫ్ జవానుల కవాతు ర్యాలీ



జగదేవ్‌పూర్, అక్టోబర్ 26, మనం న్యూస్: జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో బుధవారం రాత్రి గజ్వేల్ ఏసిపి రమేష్ ఆధ్వర్యంలో వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సిఆర్‌పిఎఫ్ జవానులతో కవాతు ర్యాలీ నిర్వహించారు. సుమారు 50 మంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు. శాంతిభద్రతలు అదుపులో లేకుంటే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరు శాంతిభద్రతలకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చంద్రమోహన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి

**జనగామ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

చేర్యాల, అక్టోబర్ 26, మనం న్యూస్: కేసీఆర్‌తోనే పట్టణం, ప్రతి పల్లె బాగుపడుతాయని, కాళేశ్వరం నీటితో చెరువులు, కుంటలు నిండుకుండలా మారాయని జనగామ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం వేచరేణి , తాడూరు, చిట్యాలతోపాటు పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు మహిళలు మంగళ హారతులతో బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న, అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి ఏదో విధంగా అందుతున్నాయన్నారు. ఎన్నికలు అయిపోగానే ప్రతి ఇంట్లో ప్రతి కుటుంబానికి రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు సౌభాగ్యలక్ష్మి పథకంతో రూ.3 వేలు అందిస్తామని, ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పించాలని, అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగుల దుర్గయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, రైతు సమన్వయ కో ఆర్డినేటర్ తాడెం రంజిత కృష్ణమూర్తి, ఏఎంసి చైర్మన్ సుంకరి మల్లేశం, సర్పంచ్ రామ్మోహన్‌రావు, ఎంపిటిసి సులోచన రవి, మైపాల్‌రెడ్డి, మండల అధ్యక్షులు గజరాజు చందు, రాళ్లబండి చందు, జితేందర్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.



## సంగారెడ్డి అసెంబ్లీ బిఆర్ఎస్ కో ఆర్డినేటర్‌గా పట్నం మాణిక్యం



సంగారెడ్డి, అక్టోబర్ 26, మనం న్యూస్ః సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి అసెంబ్లీ బిఆర్ఎస్ కో ఆర్డినేటర్‌గా డిసిసిబి ఉమ్మడి జిల్లా వైస్ ఛైర్మన్ మాణిక్యంను నియమిస్తూ మంత్రి హరీష్‌రావు గురువారం ప్రకటించారు. అందరూ సమన్వయంతో కలిసి పార్టీ అభ్యర్థి చింతా ప్రభాకర్ విజయానికి కృషి చేయాలని సూచించారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. కులం, మతం తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి తెలియజేయాలన్నారు. మూడవసారి బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించి, హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ రికార్డు సృష్టించబోతున్నారన్నారు. మంచితనానికి మారుపేరైన చింతా ప్రభాకర్‌ను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపిస్తారన్నారు.

# అభివృద్ధి చేసే వారికే పట్టం కట్టాలి

### మూడేళ్లలో రఘునందన్‌రావు చేసింది శూన్యం

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట, అక్టోబర్ 26, మనం న్యూస్ః ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పే వారిని పక్కన పెట్టి అభివృద్ధి, సంక్షేమం చేసే బిఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పిలుపునిచ్చారు. తొగుట మండలంలోని పెద్దమాసాన్‌పల్లిలో గ్రామ పార్టీ అధ్యక్షులు బోయిని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉప ఎన్నికల్లో గెలిచి మూడేళ్లయినా రఘునందన్‌రావు చేసిందేమీ లేదన్నారు. 55 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ సర్కారు తెలంగాణకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు.





తెలంగాణ సాధించిన తొమ్మిదేళ్లలోనే అభివృద్ధి, సంక్షేమం దిశగా దేశంలోనే ఆదర్శంగా నిలిచామన్నారు. రాబోయే ఎన్నికల్లో సౌమ్యుడు, అభివృద్ధి సాధకుడు ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా ఘన విజయం అందించాలని కోరారు. అంతకుముందు కొత్త ప్రభాకర్‌రెడ్డికి ఎమ్మెల్యేగా ఘన విజయం అందించేలా ఆశీర్వదించాలని ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆత్మ కమిటీ ఛైర్మన్ ప్రభాకర్ వర్మ, ఏఎంసి ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లు దోమల కొమురయ్య, కంది రాంరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సిరినేని గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్, ఎంపిటిసిలు మెట్టు వరలక్ష్మి, స్వామి, మాష్టి సుమలత కనక య్య, ఉప సర్పంచ్ అల్వాల రాజిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ పి. నారాయణరెడ్డి, యూత్, సోషల్ మీడియా బాధ్యులు బెల్లె మహేందర్, పన్యాల స్వామిరెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లి రోహిత్ గెలుపే నా లక్ష్యం

### పాపన్నపేట సీనియర్ నాయకులు ప్రశాంత్




పాపన్నపేట, అక్టోబర్ 26, మనం న్యూస్ః మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా యూత్ ఫాలోయింగ్ ఉన్న పాపన్నపేట మండల సీనియర్ నాయకులు పుల్లన్నగారి ప్రశాంత్‌రెడ్డి గురువారం పాపన్నపేట మండల కేంద్రంలోని మంజీరా గార్డెన్స్‌లో మైనంపల్లి రోహిత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తన సతీమణి, ఎంపిపి చందన రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గంలో మైనంపల్లి రోహిత్ గెలుపే లక్ష్యంగా పని చేస్తానని, పార్టీలో ఇదివరకే కొనసాగుతున్న నాయకులకు, కార్యకర్తలకు వారి ప్రాధాన్యతను వారికి కాపాడుతూనే పార్టీ పెద్దల సూచనల మేరకు పార్టీ పటిష్టతకు కృషి చేస్తానన్నారు. కాగా నియోజకవర్గంలో పాపన్నపేట మండలంలో అత్యంత ఓటు బ్యాంకు కలిగిన ప్రశాంత్‌రెడ్డి చేరిక కాంగ్రెస్ పార్టీకి కలిసి వస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రశాంత్‌రెడ్డి చేరికతో తన స్వగ్రామం మల్లంపేటలో దాదాపు బిఆర్ఎస్ క్లీన్‌స్వీప్ అయ్యిందని చెప్పవచ్చు.



## పాపన్నపేటలో భద్రతా దళాల ఫ్లాగ్‌మార్చ్

పాపన్నపేట, అక్టోబర్ 26, మనం న్యూస్ః త్వరలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ప్రజల భద్రతే లక్ష్యంగా ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించినట్లు మెదక్ డిఎస్పీ ఫణీంద్ర వెల్లడించారు. మండల కేంద్రమైన పాపన్నపేటతోపాటు మండల పరిధిలోని కొత్తపల్లి, యూసుఫ్‌పేట్, మల్లంపేట, కొడపాక, పాత లింగపల్లి గ్రామాల్లో గురువారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలన్న ఉద్దేశంతో పెద్ద ఎత్తున సిఆర్‌పిఎఫ్, సివిల్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా రూ .50 వేలకు పైగా నగదు తీసుకువెళ్తే అందుకు తగిన రశీదు ఖచ్చితంగా వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మహేందర్‌రెడ్డి, రూరల్ సిఐ రాజశేఖర్‌రెడ్డి, పాపన్నపేట్ ఎస్ఐ మహిపాల్‌రెడ్డితోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## పటాన్‌చెరులో కమలానికి ఝలక్

### మంత్రి హరీష్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన శంకర్ యాదవ్



పటాన్‌చెరు, అక్టోబర్ 26, మనం న్యూస్ః పటాన్‌చెరు నియోజకవర్గ బీజేపి సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్, మాజీ సర్పంచ్ శంకర్ యాదవ్ గురువారం పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రి హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు, కుట్రలు చేసినా రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, హ్యాట్రిక్ విజయం ఖాయమన్నారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా పరుగెత్తుతున్నాయన్నారు. రాష్ట్రప రజలు బిజేపి, కాంగ్రెస్ కుట్రలను తిప్పికొడుతారన్నారు. అనంతరం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, శాసనమండలి మాజీ ఛైర్మన్ భూపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు జైపాల్‌రెడ్డి, ఆదర్శ్‌రెడ్డి, నగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ మున్సిపల్ ఛైర్మన్ విజయలక్ష్మి

సంగారెడ్డి, అక్టోబర్ 26, మనం న్యూస్ః సదాశివపేట మాజీ మున్సిపల్ ఛైర్మన్ పట్నం విజయలక్ష్మి సుభాష్, వారి అనుచరులు సుమారు 300 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే జగ్గారెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గంలో మరోసారి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛగా సేవ చేయవచ్చని, వారు తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ వీరి సేవలను సద్వినియోగం చేసుకోవడంతోపాటు వారికి తగిన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అనంతరం పట్నం విజయలక్ష్మి సుభాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సేవ చేసుకోవడానికి అవకాశం ఇవ్వాలని జగ్గారెడ్డిని కోరడం జరిగిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే జగ్గారెడ్డి గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాంరెడ్డి, సదాశివపేట



మండల అధ్యక్షులు సిద్ధన్న, టౌన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, కంది కృష్ణ, సంగమేశ్వర్, మగ్దుం పటేల్, చిరు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రజలు నియ్యత్ ఉన్నోళ్లు

గజ్వేల్, అక్టోబర్ 26, మనం న్యూస్ః గతంలో ఎన్నడూ లేని విధంగా గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్ వైపే ఉంటారని, గజ్వేల్ ప్రజలు నియ్యత్ ఉన్నోళ్లని మంత్రి హరీష్‌రావు అన్నారు. గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డిలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ గజ్వేల్ అంటే చాలా ప్రాముఖ్యత ఉందని కేసీఆర్ ఇక్కడి నుండి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గజ్వేల్ దశ దిశ పూర్తిగా మారిందన్నారు. ఒకప్పటి గజ్వేల్‌కు, నేటి గజ్వేల్‌కు చాలా తేడా ఉందని, వచ్చే ఎన్నికల్లో గజ్వేల్‌లో కాంగ్రెస్, బీజేపిలకు డిపాజిట్‌లు కూడా దక్కవన్నారు. గజ్వేల్ ప్రజలు ఎల్లప్పుడూ సీఎం కేసీఆర్ వెంటే ఉంటారని, వారికి బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఎంతో అవసరమన్నారు. కాంగ్రెస్, బీజేపిలు అధికారంలోకి వస్తే గజ్వేల్ తిరిగి మరో 50 ఏళ్ల అభివృద్ధిలో వెనుకబడిపోతుందన్నారు. ఇకపై సీఎం కేసీఆర్ ప్రతి నెలకోసారి గజ్వేల్‌లోనే సమయం కేటాయిస్తానన్నారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో కలిసి పని చేసి బిఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయాన్ని అందించి సీఎం కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా నిలబెట్టాలన్నారు. ఎలాంటి పైరవీలకు తావు లేకుండా గజ్వేల్ అభివృద్ధిలో వందకు వందశాతం ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీకి మంచి పేరుందని దాన్ని మనం ఆలోచించి ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలను వివరించాలన్నారు. అంతేకాకుండా ఉమ్మడి మెదక్‌జిల్లాలో పదికి పది స్థానాలకు



బిఆర్ఎస్ పార్టీ గెలవడం తథ్యమన్నారు. సిద్దిపేటకంటే అత్యధిక మెజార్టీ గజ్వేల్ ప్రజలు కేసీఆర్‌కు ఇవ్వాలని, ఇందుకు కార్యకర్తలంతా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాధాకృష్ణ శర్మ, కొట్టాల యాదగిరి, ఎన్‌సి రాజమౌళి, ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఎంపిపి అమరావతి, జెడ్పిటిసి పంగ మల్లేశం, సుధాకర్‌రెడ్డి, ఎంపిటిసిలు శ్రీనివాస్‌రెడ్డి, కావ్య దర్గయ్య, ములుగు ఆత్మ కమిటీ ఛైర్మన్ గుండా రంగారెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ప్రచార రథాలు ప్రారంభం

### జెండా ఊపి ప్రారంభించిన గూడెం మహిపాల్‌రెడ్డి



పటాన్‌చెరు, అక్టోబర్ 26, మనం న్యూస్ః సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పటాన్‌చెరు మండల పరిధిలోని రుద్రారం శ్రీ గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయ ఆవరణలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచార రథాలకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి పూజలు నిర్వహించి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ శుభాకార్యానికైనా మొదటగా వినాయకుడిని పూజిస్తామని, మూడవసారి ఎమ్మెల్యేగా విజయం సాధించాలని, ప్రచార రథాలకు ప్రచారం బాగా జరగాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని, కార్యకర్తలు, నాయకులు బాగుండాలని కోరుతూ ముందుగా గణపతి పూజ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సారి నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమన్నారు.

## జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఓపెన్ హౌజ్ కార్యక్రమం



సంగారెడ్డి, అక్టోబర్ 26, మనం న్యూస్ః పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా సంగారెడ్డి పట్టణ మైదానంలో ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు ఏ విధంగా దగ్గరవుతున్నామో విద్యార్థులకు ఎస్పీ రూపేష్ వివరించారు. పోలీస్ శాఖ వినియోగించే ఆయుధాలు, వాటి పనితీరు గురించి విద్యార్థులకు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఓపెన్ హౌజ్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా సుమారు వేయి మంది విద్యార్థులు హాజరయ్యారు. పోలీస్ శాఖ నేరస్తులను సులువుగా గుర్తించడం కోసం అభివృద్ధి చేసిన ఫేస్ రికగ్నిషన్ సిస్టం, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ వంటి నూతన సాంకేతికతల గురించి వివరించారు. నేరాలు జరగకుండా నివారించడంలో, జరిగిన నేరాన్ని త్వరగా చేదించడంలో సిసి కెమెరాలు ఏవిదంగా ఉపయోగపడుతాయో వివరించారు. ట్రాఫిక్ రూల్స్, డ్రంక్ అండ్ డ్రైవ్, స్పీడ్ గన్‌ల వినియోగం వాటి పనితీరును వివరించడం జరిగింది. ఏదైనా సైబర్ క్రైమ్‌కు గురైతే వెంటనే సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు.





## కాంగ్రెస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి

### 109వ రోజుకు చేరుకున్న ఆత్మగౌరవ యాత్ర

### కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



దుబ్బాక, అక్టోబర్ 26, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికై కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అక్బర్‌పేట భూంపల్లి మండలం పోతారెడ్డిపేట గ్రామంలో గురువారం ఆత్మగౌరవ యాత్ర 109వ రోజుకు చేరుకుంది. ఈ సదర్భంగా ఆయన గడపగడపకు కాంగ్రెస్ పార్టీ అమలు చేసే సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిత్యం ప్రజా సమస్యలపై రాష్ట్రంతోపాటు దేశంలో అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను అమలు చేయనుందన్నారు. వీటి ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలపై భారం తగ్గుతుందన్నారు. బీజేపి, బిఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటేనని, గల్లీలో తిట్టుకుంటాయి, ఢిల్లీలో కలుసుకుంటాయన్నారు. రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫారం 6, 7 వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ శరత్



సంగారెడ్డి, అక్టోబర్ 26, మనం న్యూస్ః పెండింగ్‌లో ఉన్న ఫారం 6, 7లను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ శరత్ అధికారులను ఆదేశించారు. గురువారం సంగారెడ్డి నుండి డివిజన్ స్థాయి అధికారు లతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. ఈనెల 26వ తేదీ వరకు వచ్చిన ఫారాలను రేపటిలోగా పరిష్కరించాలని సూచించారు. ఎఫ్ఎస్‌టి వాహనాలకు పిపిజెడ్ కెమెరాలను ఫిట్ చేయాలని సూచించారు. ఇంటర్ డిస్ట్రిక్ చెక్‌పోస్టుల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని, ఆర్ఓ కార్యాలంలో ఫిర్యాదు మానిటరింగ్ అండ్ కంట్రోల్ రూమల్, సీ విజిల్, సోషల్ మీడియా సెల్ ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ రోజు నిర్వహించాల్సిన విధులు, చేయాల్సిన ఏర్పాట్లపై దృష్టి సారించాలన్నారు. ఓటరు సమాచార స్లిప్‌లు, రిసెప్షన్ , పంపిణీ సెంటర్లలో కావాల్సిన ఏర్పాట్లు ముందస్తు ప్రణాళికలతో చేపట్టాలన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్‌లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ నగేష్, అధికారులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి

## బిఆర్ఎస్ నాయకుల ఆర్థిక సాయం



జగదేవ్‌పూర్, అక్టోబర్ 26, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల పరిధిలోని మునిగడప గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన దేవుని బాల్‌నర్సయ్య (50) కుటుంబాన్ని సర్పంచ్ బాల్‌లక్ష్మి ఐలయ్య, ఎంపిటిసి కిరణ్‌గౌడ్, ఉప సర్పంచ్ లావణ్య మల్లేశం, ఏఎంసి డైరెక్టర్ చల్లా బాలకిషన్, బిఆర్ఎస్ గ్రామాధ్యక్షులు గుర్రం సుధాకర్, మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్‌లు పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు గుర్రం శ్రీనివాస్, కొల్లూరి నాగయ్య, పబ్బహరి, కిషన్, భాను, నర్ర స్వామి, మన్నె సత్యం, కూరాడపు సతీష్, తలారి శివలింగం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పబ్బు కోసం కొట్లాడే ఎమ్మెల్యే కావాలా...
# ప్రజల కోసం కొట్లాడే ఎమ్మెల్యే కావాలా?

**-దుబ్బాక నియోజకవర్గ ప్రజలే తేల్చుకోవాలి**

**-ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు**



దుబ్బాక, అక్టోబర్ 26, మనం న్యూస్: దుబ్బాక ఎమ్మెల్యేగా గెలిచిన రెండు న్నరేళ్లలో ప్రజల కోసం అసెంబ్లీలో దుబ్బాక అభివృద్ధి కోసం కొట్లాడుతున్న రఘునందన్‌రావు కావాలో, లేక ప్రజల బతుకులు ఆగం చేసే పబ్బులను తేవాలని మంత్రికి సిఫారసు చేసే కొత్త ప్రభాకర్‌రెడ్డి కావాలో దుబ్బాక నియోజకవర్గ ప్రజలే తేల్చుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. గురువారం రాయపోల్ మండలంలోని రామారం, గొల్లపల్లి, ఉదయపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. గ్రామాలకు ప్రచారం కోసం వచ్చిన ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు ప్రజలు డప్పు చప్పుళ్లు, మంగళహారతులు, బోనాలతో మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు అనంతరం యువతకు ఉద్యోగాలు వస్తాయని కొట్లాడడం జరిగిందని, కానీ స్వరాష్ట్రంలో ఏ ఒక్క నిరుద్యోగికి ఉద్యోగం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్‌కు మద్యంపై ఉన్న ధ్యాస యువతకు ఉద్యోగాలివ్వడంలో లేదన్నారు. దుబ్బాకలో పోటీ చేస్తున్న కొత్త ప్రభాకర్‌రెడ్డికి పబ్బులపై ఉన్న ధ్యాస ప్రజలపై లేదన్నారు. ఎంపీగా గెలిచిన తొమ్మిదేండ్లలో రాయపోల్ మండలానికి ఒక్కసారి కూడా రాలేదని ఎద్దేవా చేశారు. బీజేపీ ప్రభుత్వంలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. ప్రజల ఆశీస్సులతో తెలంగాణకు బిసి వ్యక్తే ముఖ్యమంత్రిగా ఉంటాడన్నారు. రెండేళ్ల అధికారంలో ఉంటేనే దుబ్బాకను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మరోసారి అధికారం ఇస్తే గజ్వేల్, సిద్దిపేట మాదిరిగా దుబ్బాకను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ చింతమడకలో ఇంటికి రూ.10 లక్షలు ఇచ్చాడని, దుబ్బాక ప్రజలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రాష్ట్రం మొత్తం మీద 60 లక్షల ముదిరాజ్‌లుంటే ఒక్కరికంటే ఒక్కరికి ముదిరాజ్‌లకు ఎమ్మెల్యే సీటు కేటాయించలేదన్నారు. సీఎం కేసీఆర్‌కు బిసిలంటే ప్రేమ లేదని, ఉన్నట్లయితే ఎంత మంది బిసిలకు టికెట్లు ఇచ్చాడో చెప్పాలన్నారు. మీ ఆశీస్సులతో గెలిచిన నన్ను రెండున్నరేళ్ల దీవించారని, మరోసారి మీ ఆశీర్వాదంతో కమలం గుర్తుకు ఓటేసి నన్ను గెలిపించాలని కోరారు. అంతకుముందు తొగుట మండల కేంద్రానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ హన్మంతారెడ్డి బీజేపీ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ గౌడ్, మంకిడి స్వామి, రాజిరెడ్డి, భూపాల్, లక్ష్మీనారాయణ, రవిందర్, ఆంజనేయులు, లింగం, కిషన్, రాజా గౌడ్, నర్సింలు, నర్సయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.





## రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

**బూత్ కమిటీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి**



గజ్వేల్, అక్టోబర్ 26, మనం న్యూస్: వచ్చే ఎన్నికల్లో గజ్వేల్‌తోపాటు రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. గజ్వేల్‌లోని శోభ గార్డెన్‌లో గురువారం నియోజకవర్గ స్థాయి బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల మేనిఫెస్టోలో మహాలక్ష్మి మహిళలకు ప్రతి నెల రూ.2500లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, ప్రతి ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ.15 వేలు, గృహజ్యోతి, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటివి అందించడం జరుగుతుందని కార్యకర్తలకు తెలియజేశారు. ఈ మేరకు ప్రతి గడపకు కాంగ్రెస్ మేనిఫెస్టోను తీసుకువెళ్లాలని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. అనంతరం వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఆయన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయా బూత్ కమిటీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గజ్వేల్‌కు తరలిన నాయకులు

**ఈటల రాజేందర్‌కు మద్దతుగా సమావేశానికి హాజరు**

జగదేవ్‌పూర్, అక్టోబర్ 26, మనం న్యూస్: జగదేవ్‌పూర్ మండల బీజేపీ అధ్యక్షులు కోదండం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బీజేపీ నాయకులు మండల వ్యాప్తంగా గజ్వేల్‌కు తరలి వెళ్లారు. గజ్వేల్‌లో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ నిర్వహించిన సభకు వారు తరలి వెళ్తూ మాట్లాడారు. బిసి అభ్యర్థికి ఓటేసి గెలిపించుకుంటామన్నారు. ఈటల రాజేందర్ అంటే ముదిరాజ్‌లలో చెరగని ముద్ర వేసిన వ్యక్తి అన్నారు. బహుజనులకు న్యాయం జరగాలంటే బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నామన్నారు. సమావేశానికి తరలిన వారిలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి చంద స్వామి, ఉపాధ్యక్షులు బీమరి గణేష్, కొంతం సుధాకర్, కిసాన్ మోర్చ బత్తుల వెంకటేశం యాదవ్, ఓబిసి మోర్చ చెక్కల రాజ్, యువ మోర్చ అధ్యక్షులు గుర్రం శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి తీగుల్ల యాదగిరి, ఉపాధ్యక్షులు నర్ర రాజ్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకు కుమార్, జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి లంబ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం ప్రారంభం

**ప్రారంభించిన ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి**




జగదేవ్‌పూర్, అక్టోబర్ 26, మనం న్యూస్:జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో గురువారం నాడు మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు కేసీఆర్ చాలా చేస్తున్నారని, దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి పథకాలను రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. కేసీఆర్ కిట్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతుబీమా, ఉచిత 24 గంటల కరెంటు వంటి పథకాలు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కేసీఆర్‌ను గెలిపించనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలే శం గౌడ్, జెడ్పిటిసి సుధాకర్‌రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ములుగు డివిజన్ ఆత్మ కమిటీ ఛైర్మన్ గుండా రంగారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రాచర్ల నరేష్, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్, ఏఎంసి వైస్ ఛైర్మన్ ఉపేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కావ్య దర్గయ్య, ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.



## రక్తదానం ప్రాణదానంతో సమానం

### రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎస్పీ



సంగారెడ్డి, అక్టోబర్ 26, మనం న్యూస్ః రక్తదానం ప్రాణత్యాగంతో సమానమని, అత్యవసరమయంలో అవసరమైన వారికి రక్తం దానం చేయడం ద్వారా ఒక నిండు ప్రాణాన్ని కాపాడినవారిమవుతామని ఎస్పీ రూపేష్ అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా సంగారెడ్డిలోని పోలీస్ కళ్యాణమండపంలో రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించాఉ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేసేందుకు పోలీసులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. తనతోపాటు పోలీస్ అధికారులు, సిబ్బంది, యువకులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున వచ్చి రక్తదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ రక్తదాన శిభిరంలో సుమారు 38 యూనిట్ల బ్లడ్‌ను సేకరించినట్లు తెలిపారు. కులమత భేదం లేని గ్రూపులు మాత్రమే కలిగి ఉన్న ఈ రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేం కాబట్టి రక్తానికి ఉన్న విలువ అలాంటిదన్నారు. ఈ రక్తదాన శిభిరంలో అదనపు ఎస్పీ అశోక్‌కుమార్, డిఎస్పీలు, సిఐలు, టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి, రూరల్ ఇన్‌స్పెక్టర్ సుధీర్‌కుమార్, కొండాపూర్ ఇన్స్పెక్టర్ చంద్రయ్య, ఆర్ఐలు రాజశేఖర్‌రెడ్డి, రామారావు, హ న్మిరెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణాపై సిసిఎస్ పోలీసుల విస్తృత తనిఖీలు

### 45 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం




సంగారెడ్డి, అక్టోబర్ 26, మనం న్యూస్ః జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో సిసిఎస్ సిఐ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా వ్యాప్తంగా అక్రమ మద్యం, డబ్బు రవాణాపై పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం ఇస్నాపూర్ గ్రామంలో అక్రమంగా నడుపుతున్న నాలుగు బెల్టుషాపులపై దాడులు నిర్వహించి 45 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఈ మేరకు సదరు నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# స్ట్రాంగ్ రూమ్ వద్ద పకడ్బందీ చర్యలు చేపట్టాలి

### 24/7 సిసిటివి పర్యవేక్షణ ఉండాలి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్

సిద్దిపేట, అక్టోబర్ 26, మనం న్యూస్ ప్రతినిధిః శాసనసభ ఎన్నికల అనంతరం వివి ప్యాట్‌లు, ఓటింగ్ యంత్రాలు భద్రపరచడంతోపాటు నాలుగు శాసనసభ స్థానాల కౌంటింగ్ ఒకే చోట ఉన్నందున స్ట్రాంగ్ రూమ్ వద్ద 24/7 పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జె పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం సిద్దిపేట పొన్నాల శివారులోని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలోని సిద్దిపేట నియోజకవర్గ ఎన్నికల స్ట్రాంగ్‌రూమ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర బలగాలతో మాట్లాడుతూ స్ట్రాంగ్‌రూమ్ వద్ద సిబ్బంది సమయ పాలన, అటెండెన్స్ రిజిష్టర్





, సిసి కెమెరా ఫుటేజీని పరిశీలిస్తూ ఏవైనా సాంకేతిక సమస్య తలెత్తితే వెంటనే ఆర్ఓ లేదా ఏఆర్ఓకు సమాచారం అందించాలన్నారు. స్ట్రాంగ్‌రూమ్‌ను కవర్ చేసేలా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఒక్క నిమిషం కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చూడాలన్నారు. కౌంటింగ్ సమయంలో నాలుగు నియోజకవర్గాలకు వేరు వేరుగా మార్గాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు వెదురు కర్రలతో బారికేడ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ ముస్తాబాద్ చౌరస్తాలోని విద్యుత్ శాఖ వసతిగృహం, రంగనాయక సాగర్ వద్ద గల ఇరిగేషన్ వసతి గృహం, మెయిన్ రోడ్డులో గల హరిత మినర్వా హోటల్‌ను ఎన్నికల జనరల్ అబ్జర్వర్, ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్‌తోపాటు వసతిని పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్ఓ రమేష్ బాబు, ఏఆర్ఓ దిలీప్ కుమార్, మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తీగుల్‌లో ఘనంగా దుర్గామాత నిమజ్జనోత్సవం



జగదేవ్‌పూర్, అక్టోబర్ 26, మనం న్యూస్ః తీగుల్‌లో అంగ రంగ వైభవంగా తీగుల్ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్‌రావు పర్యవేక్షణలో స్టార్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శివాలయంలో ప్రతి సంవత్సరం అమ్మవారి శరన్నవరాత్రి ఉత్స వాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర ఘనంగా నిర్వహించి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు బునారి రాజు, రాజశేఖర్‌రెడ్డి, వెంకటేష్, లక్ష్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, భానుచారి, మహేష్, రామ్‌చారి, ఆయా యువజన సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.





## సంక్షేమ పథకాలను చూసి ఓటేయండి

### -పదేళ్లలో మెదక్‌ను అభివృద్ధి చేశా...మరోసారి ఆశీర్వదించండి

### -పాపన్నపేటలో పద్మాదేవేందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం

పాపన్నపేట, అక్టోబర్ 26, మనం న్యూస్ః సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి ఓటేయాలని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం పాపన్నపేట మండల పరిధిలోని డాక్యా తండా, రాజ్యా తండా, దుమ్లా తండాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె తండాల్లో తిరిగి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని, పథకాలను చూసి మరోసారి ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్‌లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. ఈసారి ప్రభుత్వం ఏర్పడ్డాక అసైన్డ్ భూములకు పట్టాలిస్తామని, ఆ తర్వాత వాటిని అమ్ముకోవడానికి, కొనుక్కోవడానికి అవకాశం ఉండేలా మార్పులు చేస్తామన్నరు. పదేళ్లలో మెదక్ నియోజకవర్గాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేశామన్నారు. ప్రచారంలో భాగంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆమె వెంట మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నోడల్ అధికారులు పూర్తి అవగాహనతో విధులు నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్

సంగారెడ్డి, అక్టోబర్ 26, మనం న్యూస్ః ఎన్నికల విధుల నిర్వహణకు ఏర్పాటు చేసిన ఆయా కమిటీల నోడల్ అధికారులు పూర్తి అవగాహనతో విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలంలో ఎంసిఎంసి, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఎక్స్‌పెండీచర్ మానిటరింగ్ కమిటీ, స్వీప్ తదితర కమిటీల నోడల్ అధికారులు, ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కమిటీలు చేస్తున్న పనులు, నిర్వహిస్తున్న రిజిష్టర్లు, రిపోర్టులను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీకి ఎన్నికల ప్రచారం నిమిత్తం వచ్చే దరఖాస్తులు, వాటిని పరిశీలించే విధానం, అనుమతులు జారీ చేయడంలో పాటించాల్సిన నిబంధనలు తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. ప్రతి రోజు ఎంసిఎంసి కమిటీ వివిధ పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే ప్రచార ప్రకనటలు, అభ్యంతరకర వీడియోలు, సందేశాలు తదితరాలపై దృష్టి సారించాలన్నారు. ఎన్నికల ప్రచారం కోసం వచ్చే దరఖాస్తులకు సంబంధించి



అంశాలు, వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించారు. సోషల్ మీడియాను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఆయా రిజిష్టర్‌లను సజావుగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ నగేష్, డిపిఓ సురేష్ మోహన్, డిఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు, డిటిఓ కవిత, డిసిఓ ప్రసాద్ తోఆపటు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.